# ఆంధ్రాలో సామాజిక -సాంస్కృతిక చైతన్యం

1. గాంధీజీ 1930లో దండి శాసనోల్లంఘన ఉప్పు తయారీ సేకరణ ఉద్యమాన్ని ఎక్కడి నుంచి ప్రారంభించారు?

**జ:సబర్మతి ఆశ్రమం**

2. 1928లో సైమన్ కమిషన్ బహిష్కణోద్య మానికి టంగుటూరి ప్రకాశం పంతులు ఎక్కడి నుంచి నాయకత్వం వహించారు?

**జ:మద్రాసు**

3. దళితుల ఆది ఆంధ్ర సదస్సును 1917లో గూడూరు రామచంద్రరావు అనే సంఘ సంస్కర్త విజయవాడలో నిర్వహించారు. ఆ సదస్సుకు అధ్యక్షుడు?

**జ:భాగ్యరెడ్డి వర్మ**

4. 'శంభూక వధ' రచయిత?

**జ:త్రిపురనేని రామస్వామి చౌదరి**

5. ఫిరదౌసీ, గబ్బిలం గ్రంథాల రచయిత?

**జ:గుర్రం జాషువా**

6. 1906లో జగన్ మిత్ర మండలి పేరుతో సంస్థను ఎవరు ఏర్పాటు చేశారు?

**జ:భాగ్యరెడ్డి వర్మ**

7. గుంటూరు జిల్లా నరసరావు పేట కోటప్ప కొండ సంఘటనైన మహా శివరాత్రి ఉత్సవ సందర్భంలో 1909లో ఉరిశిక్షకు గురైన రైతు? **జ: చిన్నప్పరెడ్డి**

8. ఆంధ్రాలో వందేమాతరం ఉద్యమం సందర్భంలో రాజమండ్రిలో ప్రధాన పాత్ర పోషించిన వారు?

**జ:గాడిచర్ల హరి సర్వోత్తమ రావు**

9. గుడిసెలు కాలిపోతున్నాయి, పాలేరు, కూలీరాజు గ్రంథాలు రచించిన వారు?

**జ:బోయి భీమన్న**

10. 'హరిజన శతకం' రచయిత?

**జ:కుసుమ ధర్మన్న**

11. 'నేను నా దేశం' అనే స్వీయ చరిత్ర ఎవరు రచించారు? **జ: దరిశి చెంచయ్య**

12. నా జీవిత కథ-నవ్యాంధ్రం రచయిత?

**జ:అయ్యదేవర కాళేశ్వరరావు**

13. అండమాన్ జీవితం అనే గ్రంథ రచయిత?

**జ:ప్రతివాది భయంకరాచార్యులు**

14. మహర్ల ఉద్యమం ఎవరు నడిపారు?

**జ:బీఆర్ అంబేద్కర్**

15. 'హరిజన సేవక్' సంఘాన్ని ఎవరు స్థాపించారు? **జ: గాంధీ మహాత్ముడు**

16. చిలకమర్తి లక్ష్మీ నరసింహం 'భరత ఖండంబు-చక్కని పాడియావు' అనే గేయాన్ని ఏ ఉద్యమ కాలంలో రచిం చారు? **జ: స్వదేశీ ఉద్యమం**

17. సరోజినీ నాయుడు రచించిన 'అవేక్‌మదర్' గీతాన్ని 'నూతన హైందవ మాతృగీతం' పేరుతో తెలుగులో అనువదించినవారు?

**జ:గాడిచర్ల హరిసర్వోత్తమ రావు**

18. గరిమెళ్ల సత్యనారాయణ 'మాకొద్దీ తెల్ల దొరతనం' అనే గేయం ఏ ఉద్యమ కాలంలో రచించాడు?

**జ:సహాయ నిరాకరణోద్యమం**

19. చీరాల-పేరాల శాసనోల్లంఘన ఉద్యమం 1921లో ఎవరి నాయకత్వంలో జరిగింది?

**జ:దుగ్గిరాల గోపాల కృష్ణయ్య**

20. హైదరాబాద్ సంస్థానంలో ఆది హిందూ ఉద్యమం ఎవరు నడిపారు?

**జ:భాగ్యరెడ్డివర్మ**

21. ప్రభుత్వం అల్లూరి సీతారామరాజును బంధించడానికి నియమించిన ప్రత్యేక కమిషనర్? **జ: రూథర్‌ఫర్డ్**

22. రామదండు స్వచ్ఛంద దళం ఏ ఉద్యమానికి సంబంధించింది?

**జ: చీరాల-పేరాల సత్యాగ్రహం**

23. 1920 మద్రాసు శాసనసభకు జస్టిస్ పార్టీ మొదటి ముఖ్యమంత్రి ఎవరు?

**జ: సుబ్బరాయన్ రెడ్డియార్**

24. 1922 మంచాలపాడు నుంచి పల్నాటి అటవీ సత్యాగ్రహం ఉద్యమానికి నాయ కత్వం వహించి, ఆంగ్లేయుల తుపాకీ గుళ్లకు బలైన వీరుడు?

**జ:కన్నెగంటి హనుమంతు**

25. జాతీయ విద్యాభివృద్ధి కోసం అనీబిసెంట్ ఆంధ్రాలో జాతీయ కళాశాలను ఎక్కడ స్థాపించారు? **జ: మదనపల్లెలో**

26. ఆంధ్రాలో సహాయ నిరాకరణోద్యమం సమయంలో బాలగంగాధర్ తిలక్ స్వరాజ్య నిధికి నిలువు దోపిడీ ఇచ్చినవారు? **జ: మాగంటి అన్నపూర్ణమ్మ**

27. అఖిల భారత దళిత వర్గాల ఫెడరేషన్ స్థాపించినవారు? **జ: బి.ఆర్.అంబేద్కర్**

28. బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా సి.ఎన్.మొదలియార్, టి.ఎన్.నాయర్, పి.త్యాగరాజుశెట్టి 'జస్టిస్ పార్టీ'ని ఎప్పుడు స్థాపించారు? **జ: 1916లో**

29. 1925లో మద్రాసు ఆత్మ గౌరవ ఉద్యమాన్ని ప్రారంభించినవారు?

జ: ఈ.వీ. రామస్వామి నాయకర్

## గత పరీక్షల్లో అడిగిన ప్రశ్నలు

1. ఆంధ్రా శివాజీగా పేరు గాంచిన వారు?

(గెజిటెడ్–2005)

**జ:పర్వతనేని వీరయ్య చౌదరి**

2. కందుకూరి వీరేశలింగంను దక్షిణ భారత ఈశ్వర చంద్ర విద్యాసాగరుడు అని అభివర్ణించిన వారు?

(గెజిటెడ్–2005)

**జ:మహాదేవ గోవింద్ రనడే**

3. ''వీర గంధము తెచ్చినారము.. వీరు లెవ్వరో తెల్పుడీ'' అనే గేయం ఏ ఉద్యమ కాలంలో రచించారు? (గెజిటెడ్–2005)

**జ:సహాయ నిరాకరణోద్యమం**

4. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వందే మాతర ఉద్యమం ఎప్పుడు జరిగింది?

**జ:1938లో** (గెజిటెడ్–2005)

5. ఫార్వర్డ్ బ్లాక్‌ను నెలకొల్పిన వారు?

(గెజిటెడ్–2005)

**జ:సుభాష్ చంద్రబోస్**

6. ఫ్రెంచి వారు తమ స్థావరాన్ని ఎక్కడ నెల కొల్పారు? (గెజిటెడ్–2005)

**జ:పాండిచ్చేరి**

7. ఆత్మ గౌరవ సభను ఎవరు స్థాపించారు?

(గెజిటెడ్–2005)

**జ:పెరియార్ రామస్వామి నాయకర్**

8. హిస్టరీ ఆఫ్ తెలంగాణ ఆర్మ్‌డ్ స్ట్రగుల్ (తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర)ను రచించిన వారు?

(గ్రూప్–2, 2008)

**జ:దేవుల పల్లి రామానుజరావు**

9. 'సతీ హిత బోధిని' పత్రికను స్థాపించిన వారు? (గ్రూప్–2, 2008)

**జ:కందుకూరి వీరేశలింగం**

10. ఉస్మానియా విశ్వ విద్యాలయాన్ని ఎప్పుడు నెలకొల్పారు?

**జ:1918లో** (గ్రూప్–2, 2008)

11. ఎవరి ప్రయోజనాలు లక్ష్యంగా జస్టిస్ పార్టీని నెలకొల్పారు? (గ్రూప్–2, 2008)

**జ:బ్రాహ్మణేతరుల**

12. తొలి వితంతు పునర్ వివాహాన్ని కందు కూరి వీరేశలింగం ఎప్పుడు జరిపిం చారు? (గ్రూప్-2, 2008)

**జ:డిసెంబరు 11, 1881లో**

13. వీర తెలంగాణ రచయిత?

**జ:రావి నారాయణ రెడ్డి** (గ్రూప్-2, 2008)

14. 'ఎట్ ద ఫీట్ ఆఫ్ ది మాస్టర్' అనే గ్రంథాన్ని రచించిన వారు?

**జ:జిడ్డు కృష్ణమూర్తి** (గ్రూప్-2, 2008)

15. భారత జాతీయ కాంగ్రెస్‌కి అధ్యక్షత వహించిన తొలి ఆంధ్రుడు పి.ఆనం దాచార్యులు. ఈయన ఏ సంవత్సరంలో కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు?

(గ్రూప్-2, 2008)

**జ:1891లో**

16. తెలుగులో తొలి నవల?

(గ్రూప్-2, 2008)

**జ:రాజశేఖర చరితము**

17. మహా ప్రస్థానం రచించింది?

(గ్రూప్-2, 2008)

**జ:శ్రీరంగం శ్రీనివాసరావు**

18. ఆంధ్ర విశ్వవిద్యాలయం తొలుత ఏర్పడి నప్పుడు దాని కార్యస్థానం ఎక్కడుం డేది? (గ్రూప్-2, 2008)

**జ:విజయవాడ (బెజవాడ)**

19. కింది జాబితాలో జత కాని వ్యక్తిని గుర్తించండి? (గ్రూప్-2, 2008)

1) రావి నారాయణ రెడ్డి

2) బద్దం ఎల్లారెడ్డి 3)వి.అళ్వార్ స్వామి

4) రామానంద తీర్థ

**జ:రామానందతీర్థ**

20. 1934లో ఏర్పడిన రాయలసీమ మహాసభ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?

**జ:మద్రాసు** (గ్రూప్-2, 2008)

21. సోషలిస్టు పార్టీ ఆంధ్ర విభాగానికి ప్రథమ కార్యదర్శి? (గ్రూప్-2, 2008)

**జ:ఎన్.జి.రంగా**

22. హైద్రాబాద్ రాష్ట్రంలో ఇత్తెహాద్-ఉల్- ముస్లీమీన్ ఆవిర్భవించిన సంవత్సరం?

**జ:1927** (గ్రూప్-2, 2008)

23. ఆంధ్రాలో జరిగిన శాసనోల్లంఘనోద్య మానికి డిక్టేటర్‌గా నియమితుడైన నాయకుడు? (గ్రూప్–2, 2008)

**జ:కొండా వెంకటప్పయ్య**

24. మద్రాసు ప్రెసిడెన్సీలో రైత్వారీ విధా నాన్ని మొదట ఎక్కడ ప్రవేశ పెట్టారు? (గ్రూప్–2, 2008)

**జ:రాయలసీమ**

25. వేమన పద్యాలు సేకరించినవారు? (గ్రూప్–2, 2008)

**జ:సి.పి.బ్రౌన్**

26. వందేమాతరం ఉద్యమ కాలంలో బిపిన్ చంద్రపాల్ ఆంధ్రాలోని జిల్లాలను సంద ర్శించారు. ఆయన మచిలీపట్నంలో బస చేసినప్పుడు ఎవరి అతిథిగా ఉన్నారు? (గ్రూప్–2, 2008)

**జ:కోపల్లె హనుమంతరావు**

27. హైదరాబాద్‌లో నిజాం కళాశాలను ఏర్పాటుచేసిన సంవత్సరం? (గ్రూప్–2, 2008)

**జ:1887లో**

28. 1857 తిరుగుబాటు సమయంలో రాయలసీమలో తిరుగుబాటు రేకిత్తిం చడానికి ప్రయత్నం జరిగిన పట్టణం? (గ్రూప్–2, 2008)

**జ:కడప**

29. నెల్లూరులో జరిగిన జమీందారీ వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి? (గ్రూప్–2, 2008)

**జ:ఓరుగంటి వెంకట సుబ్బయ్య**

30. 'కాంచనమాల' ప్రఖ్యాత? (గ్రూప్–1, 1995)

**జ:సినిమా కథానాయికి**

31. వ్యవహారిక తెలుగును కవిత్వంలో రాసిన మొదటి ఆంధ్రప్రదేశ్ కవి? (గ్రూప్–1, 1994)

**జ:శ్రీశ్రీ**

32. 'మాలపల్లి' తెలుగు నవలా రచయిత? (గ్రూప్–1, 1994)

**జ:ఉన్నవ లక్ష్మీనారాయణ**

33. 'రాజశేఖర చరితము' తెలుగు నవలా రచయిత? (గ్రూప్–1, 1994)

**జ:కందుకూరి వీరేశలింగం**

34. స్థానం నరసింహారావు ప్రఖ్యాత తెలుగు? (గ్రూప్–1, 1994)

**జ:రంగస్థల నటుడు**

35. గూడవల్లి రామబ్రహ్మం ప్రఖ్యాత? (గ్రూప్-1, 1994)

**జ:తెలుగు సినీ దర్శకుడు**

36. 'దేశభక్త'గా పేరుపొందిన తెలుగు వ్యక్తి? (గ్రూప్-1, 1994)

**జ:కొండా వెంకటప్పయ్య**

37. 'ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ బెంగాల్' స్థాపకుడు? (గెజిటెడ్ -2005, 2003)

**జ:విలియం జోన్స్**

38. స్వాతంత్ర్యం రాకపూర్వం హైదరాబాద్ లోని ఏ కళాశాలలో రఘుపతి వెంకట రత్నం నాయుడు ప్రధానోపాధ్యాయు డుగా పనిచేశారు? (గ్రూప్-1, 2003)

**జ:మహబూబ్ కళాశాల**

39. కందుకూరి వీరేశలింగం పరమపదించిన సంవత్సరం? (గ్రూప్-1, 2003)

**జ:1919**

40. వీటిలో భిన్నమైంది?

1) సతీహిత బోధిని 2) హాస్య సంజీవని 3) బ్రహ్మప్రకాశిక 4) వివేకవర్ధిని

**జ:బ్రహ్మప్రకాశిక**

41. నిజాం-ఉల్-ముల్క్ స్థాపించింది?

**జ:అసఫ్‌జాహీవంశం** (గ్రూప్-1, 2002)

42. భగవద్గీతను తొలిసారిగా ఆంగ్లంలోకి అనువదించినవారు? (గ్రూప్-1, 1999)

**జ:చార్లెస్ విల్కిన్స్**

43. 'లోక హితవాది'గా పేరొందిన జాతీయ నాయకుడు? (గ్రూప్-2, 2008)

**జ:గోపాల్ హరిదేశ్‌ముఖ్**

44. కాకినాడ బాంబు కేసులో 14 ఏళ్ల జైలు శిక్ష పడి అండమాన్ దీవుల్లోని సెల్యులార్ జైలుకు తరలిన ఆంధ్ర జాతీయ నాయ కుడు? (గెజిటెడ్-2005)

**జ: ప్రతివాది భయంకరాచార్యులు**

45. బంకించంద్ర ఆనంద్‌మఠ్ నవల దేనిని ఉల్లేఖిస్తుంది? (గ్రూప్-1, 1999)

**జ:సన్యాసి తిరుగుబాటు**

46. భారత్ స్వాతంత్ర్యం పొందేనాటికి ఇంగ్లండ్ ప్రధాని? (గ్రూప్-1, 1999)

**జ:అట్లీ**

47. దేని స్మృతి చిహ్నంగా చార్మినార్ నిర్మించారు? (గెజిటెడ్–2005)

**జ:ప్లేగువ్యాధి నిర్మూలనలో విజయం**

48. 'భారత జాతీయ కాంగ్రెస్ అధీకృత చరిత్రకారుడ'ని పేరొందినవారు?

(గెజిటెడ్–2005)

**జ:పట్టాభి సీతారామయ్య**

49. ఆంధ్రాలో మొదటి బాలికల పాఠశాల ఎక్కడ నెలకొల్పారు? (గెజిటెడ్–2005)

**జ:ధవళేశ్వరం**

50. 'విజ్ఞాన చంద్రికా' గ్రంథమాలను ఎవరు స్థాపించారు? (గెజిటెడ్–2005)

**జ:కొమర్రాజు వెంకట లక్ష్మణరావు**

SAKSHI